
# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 121 | పేజీలు: 4 | వెల: 4/- | సోమవారం 25, నవంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

గవర్నర్‌ను కలిసి ఇండియా కూటమి బలం, ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమని లేఖ అందచేస్తున్న సీఎం హేమంత్ సోరెన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

## మా ఇల్లు బఫర్ జోన్‌లో లేదు

◆ హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ

హైదరాబాద్, నవంబర్23(నమస్తే ఉదయం): నగరంలోని మధురా నగర్‌లో మేం నివాసం ఉంటున్న ఇల్లు నాలుగు దశాబ్దాల కిందట మా నాన్నగారు నిర్మించినది. కృష్ణకాంత్ పార్కు దిగువున ఉన్న వేలాది ఇళ్ళ తర్వాత మా ఇల్లు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో ఏమన్నారంటే... మా నాన్నగారు నిర్మించిన ఈ ఇల్లు బఫర్ జోన్లో ఉందని కొన్ని సామాజిక మాధ్యమాల్లో పాటు పేపర్లలో వచ్చిన వార్తలో వాస్తవం లేదు.

ఒకప్పటి పెద్ద చెరువునే రెండున్నర దశాబ్దాల క్రితం కృష్ణకాంత్ పార్కుగా మార్చిన విషయం అందరికీ తెలిసిందే. అయినప్పటికీ చెరువు కట్టకు దిగువున10 మీటర్లు దాటితే.. కిందన ఉన్న నివాసాలు ఇరిగేషన్ నిబంధనల మేరకు బఫర్ జోన్ పరిధిలోకి రావు. అయినప్పటికీ కట్టకు దాదాపు కిలో మీటర్ దూరంలో మేం నివాసం ఉంటున్న ఇల్లు ఉంది. వాస్తవాలు ఇలా ఉంటే తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొంతమంది చేస్తున్న ప్రయత్నాన్ని ఖండిస్తున్నాను.




మా నాన్న ఎ.పి.వి.సుబ్బయ్య 1980 సంవత్సరంలో మేం ఉంటున్న ఇంటిని నిర్మించారు. 44 సంవత్సరాల క్రితం నిర్మించిన అదే ఇంట్లో మా తండ్రితో కలిసి ఉంటున్నాం. ప్రస్తుత కృష్ణాకాంత్ పార్కు గా ఉన్న స్థలంలో సుమారు 25 సంవత్సరాల క్రితం ఒక చెరువు ఉండేది. చెరువున్నప్పటి నిబంధనల ప్రకారం అయినా మేం ఉంటున్న నివాసం కట్టకు ఒక కిలోమీటరు దూరంలో ఉంది.

సంస్కృతీ సంప్రదాయాలలో భాగంగా చెరువు కట్ట మీద, కట్టను ఆనుకొని కట్ట మైసమ్మ ఆలయాలు నిర్మిస్తారనే విషయం అందరికీ తెలిసిందే. మేం నివాసం ఉంటున్న ఇంటికి ఒక కిలోమీటరు దూరంలో కట్ట మైసమ్మ గుడి ఉంది. ఎక్కడైనా చెరువు కట్ట ఎత్తుపై ఆధారపడి దిగువ భాగంలో 5-10 మీటర్ల వరకు ఉన్న స్థలాన్ని బఫర్ జోన్ గా ఇరిగేషన్ శాఖ పరిగణిస్తుంది. 25 ఏళ్ల క్రితం పెద్దచెరువు.. ప్రస్తుతం కృష్ణకాంత్ పార్కుగా మారిన స్థలం మా నివాసానికి 1 కి.మీ దూరంలో ఉంది. ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నాను.మేం నివాసం ఉంటున్న ఇల్లు బఫర్ జోన్లో లేదు అనేది వాస్తవం. అందరూ గ్రహించాలి. ఇందుకు సంబంధించిన ఫొటోలు కూడా పరిశీలించాలని కోరుతున్నాను.




## ఉద్యమ చరిత్రపై కేసీఆర్ చెరిగిపోని సంతకం

- మళ్లీ రెండు జాతీయ పార్టీల మెడలు వంచాల్సిన పరిస్థితి
- నవంబర్ 29న 33 జిల్లాల్లో మా పార్టీ కార్యాలయాల్లో ఘనంగా దీక్షా దివస్
- దీక్షా దివాస్ కార్యక్రమ నిర్వహణ కోసం ఈ నెల 26 న అన్ని జిల్లాల్లో సన్నాహక సమావేశాలు
- సెంబర్ 9 రోజు మేడ్చల్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తాం
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,నవంబర్23(నమస్తే ఉదయం): 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27, 2001 నాడు గులాబీ జెండాను ఎగరవేసిన నాయకులు కేసీఆర్. తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి...తెలంగాణ ఉద్యమ చరిత్ర పై కేసీఆర్ అనే చెరిగిపోని సంతకం చేసిన మహానాయకులు కేసీఆర్. నవంబర్ 29, 2009 న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజని మన అందరికీ తెలుసు. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం. ఆనాడు కేసీఆర్ సచ్చుడో... తెలంగాణ తెచ్చుడో అని తెగువ కనబరిచిన నాయకుడికి 3 కోట్ల మంది ప్రజలు ముక్త కంఠంతో అండగా నిలబడ్డారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి, మెప్పించి...కులాలకు మతాలకు అతీతంగా అందరినీ కలిపిన సందర్భం దీక్షా దివస్. అప్పుడున్న సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు ఛిద్రం అయ్యింది.

మళ్లీ ఈ రోజు అవే పరిస్థితులు కనిపిస్తు న్నాయి. అవే నిర్బంధాలు, అవే అణచివేతలు, అవే దుర్భర పరిస్థితుల నేపథ్యం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కనిపిస్తున్నాయి. ఆనాడు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో నేడు మళ్లీ రెండు జాతీయ పార్టీల మెడలు వంచాల్సిన పరిస్థితి ప్రతి పౌరుని మీద ఉన్నది.

కాంగ్రెస్ కు అధికారం ఇస్తే తెలంగాణ మళ్లీ అదే అంధకారమనే పరిస్థితి వచ్చింది. ఒక్క వర్గం కాదు...సంపన్న వర్గాల నుంచి అట్టడుగు వర్గాల వరకు అందరూ బాధపడుతున్నారు. అందుకే దీక్షా దివస్ నుంచి స్ఫూర్తి పొంది...కాంగ్రెస్ కబంధ హస్తల నుంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవటానికి మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైంది.

స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని ప్రొఫెసర్ జయశంకర్ గారు తరుచూ చెప్పేది. ఈ రోజు ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని, ఆనాటి పాలనను కోరుకుంటు న్నారు. దాని కోసం మా పార్టీ శ్రేణులు కలిసి కట్టుగా ముందుకు వెళ్లాల్సిన సందర్భం. నవంబర్ 29 న 33 జిల్లాల్లో మా పార్టీ కార్యాలయాల్లో ఘనంగా దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించనున్నాం. తెలంగాణ పై కేసీఆర్ ఏ విధంగా చెరగని ముద్ర వేశారో మళ్లీ గుర్తు చేసుకుంటూ... రెండు జాతీయ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు కదం తొక్కుతాం. 29 నవంబర్ రోజు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కదం తొక్కాలని పార్టీ నేతలకు పిలుపు ఇస్తున్నాం. ఈ కార్యక్రమాల నిర్వహణకు అన్ని జిల్లాలకు సీనియర్ నాయకులను ఇంఛార్జ్ లుగా నియమించాం.

దీక్షా దివాస్ కార్యక్రమ నిర్వహణ కోసం ఈ నెల 26 న అన్ని జిల్లాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తాం. 29 నాడు దీక్షా దివస్ ఘనంగా నిర్వహించనున్నాం. కేసీఆర్ తన దీక్షను ముగించిన డిసెంబర్ 9 రోజు మేడ్చల్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తాం. మా పార్టీ నాయకులంతా ఆరోజు పెద్ద ఎత్తున ఉత్సవాలు చేస్తూ తెలంగాణ తల్లికి ప్రణమిల్లుతాం. కేసీఆర్ దీక్షలో నిమ్స్ హాస్పిటల్ పాత్ర కూడా ఘనమైనది. ఆ రోజు నిమ్స్ ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారింది.

అందుకే ఆ రోజు నిమ్స్ హాస్పిటల్ లో అన్నదానం, రోగులకు పండ్లు పంపిణీ చేసాం. దీక్షా దివస్ తో పాటు తెలంగాణ తల్లి విగ్రహా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.ఆనాటి కార్యక్రమాలు, ఉద్యమ జ్ఞాపకాలను మళ్లీ గుర్తు తెచ్చే విధంగా మీడియా కూడా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఈ దుర్మార్గ కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం.

రెడ్డి సంఘం వన సమారాధనలో రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



## ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటాం

మధిర,నవంబర్23(నమస్తే ఉదయం): ప్రజలందరికీ ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటామని.. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. మధిర తునికపాడు వద్ద మామిడి తోటలో ఆదివారం నిర్వహించిన రెడ్డి సంఘం వారి వనభోజనాలకు వీరు హాజరై.. సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి వన సమారాధనలతో అందరిలో ఐక్యత పెరుగుతుందని, ఆరోగ్యకర వాతావరణం నెల కొంటుందని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా.. కాంగ్రెస్ పాలన సాగుతోందని.. అందరికీ అండగా ఉంటామని అభయమిచ్చారు.

డాక్టర్ కోటా రాంబాబు నివాసానికి.. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మధిర లోని



కాంగ్రెస్ జిల్లా నేత డాక్టర్ కోటా రాంబాబు నివాసానికి వెళ్లారు. అక్కడ తేనీటి విందు స్వీకరించి.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలుసుకున్నారు.



## 18 డిమాండ్లతో బీసీ రణభేరి మహాసభ

◆ కృష్ణయ్య వెల్లడి

హైదరాబాద్, నవంబర్23(నమస్తే ఉదయం): 18 డిమాండ్లతో బీసీ రణభేరి మహాసభ నిర్వహించనున్నట్టు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈ సభకు అన్ని పార్టీల నేతలను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు.

ప్రైవేట్ రంగంలోనూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టి, చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. కేంద్రం చేపట్టబోయే జన గణనలో కుల గణన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్నుకున్న ప్రజల కోసం కష్టపడి పని చేయండి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

రాంచీ,నవంబర్23(నమస్తే ఉదయం): ఈ దేశాన్ని ఒక వికృతమైన పార్టీ పరిపాలిస్తోంది, ఆ పార్టీని కాదని మిమ్ములను ఎన్నుకున్న ప్రజల కోసం కష్టపడి పని చేయాలని ఏఐసీసీ పరిశీలకుడు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం సీఎం హేమంత్ సోరేన‌ను కాంగ్రెస్ కీలక నేతలతో కలిసి చర్చలు జరిపారు. తదుపరి ఇండియా కూటమి నేతలు అంతా కలిసి గవర్నర్ను సంప్రదించి సంఖ్యా బలాన్ని వివరించారు. ఆదివారం సాయంత్రం రాంచీలోని హెూటల్ చాణక్యలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశంలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలను ఆయన అభినందించారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని వికృత పార్టీ చూస్తోంది. అటువంటి విచ్ఛిన్నకర పార్టీని కాదని మిమ్ములను ఎన్నుకున్న ప్రజల జీవితాల్లో మార్పులు తెచ్చేందుకు గట్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యేలను కోరారు. ఈ సమావేశంలో కూర్చున్న వాళ్లు అదృష్టవంతులు, ఎంతోమంది కాంగ్రెస్



పార్టీ నుంచి పోటీ చేయాలని బలంగా ఆశించారు. ఆశించిన అందరికీ సీట్లు దొరకలేదు... కానీ రాజకీయాల్లో పనిచేయడం ఒక ఎత్తు అయితే కాంగ్రెస్ పార్టీలో పని చేయడం అదృష్టం అనుకోవచ్చు అని వివరించారు. ఎందుకంటే ఈ పార్టీ దేశాన్ని వలస పాలన నుంచి విముక్తి చేసింది, ప్రజాస్వామ్య పరిరక్షణకు అలుపెరగని పోరాటం చేస్తుంది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పార్టీ మిమ్ములను సాధరంగా ఆహ్వానిస్తుంది, తెలంగాణ ప్రభుత్వం, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పక్షాన మీ అందరిని అభినందిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జారండ్ ఇంచార్జ్ సిరివెళ్ల ప్రసాద్, ఏఐసీసీ కార్యదర్శి గులాం అహ్మద్ మీర్, పార్టీ సీనియర్ పరిశీలకుడు పీసీసీ ప్రెసిడెంట్ కేశవ్ మహాతో తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులకు 'టి-సాట్' జనరల్ స్టడీస్ ఫర్ ఆల్

- ఐదు నెలలు, 600 ఎపిసోడ్స్ పోటీ పరీక్షల పాఠ్యాంశాలు
- ప్రతి రోజూ రెండు గంటల ప్రత్యేక ప్రసారాలు
- ఈ నెల 25వ తేదీ సోమవారం నుండి ప్రారంభం
- సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్23(నమస్తే ఉదయం): తెలంగాణ నిరుద్యోగ యువతకు టి-సాట్(తెలంగాణ స్కిల్ అకడమిక్ ట్రైనింగ్) నెట్వర్క్ అనునిత్యం అండగా నిలుస్తోంది. పోటీ పరీక్షలు ఏవైనా...వాటికి యువతను సమాయత్తం చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోంది. ఆ ప్రయత్నంలో భాగంగానే 'జనరల్ స్టడీస్ ఫర్ ఆల్' పేరుతో అన్ని పోటీ పరీక్షలకూ ఉపయోగపడే కంటెంట్ ఈ నెల 25వ తేదీ సోమవారం నుండి ప్రసారం చేయాలని నిర్ణయించినట్లు టి-సాట్(తెలంగాణ స్కిల్ అకడమిక్ ట్రైనింగ్) సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి పోటీ పరీక్షకూ కంటెంట్




అందిస్తున్న టి-సాట్(తెలంగాణ స్కిల్ అకడమిక్ ట్రైనింగ్) నెట్వర్క్ కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వహించే పోటీ పరీక్షలకు ఎల్లవేళలా పోటీ పరీక్షల కంటెంట్ అందించిన ఏకైక సంస్థగా పేరుతెచ్చుకుందని వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

పోటీ పరీక్షల అవగాహన పాఠ్యాంశాల ప్రసారాల్లో భాగంగా ఆధునిక సాంకేతిక పరి జ్ఞానంతో కూడిన సుమారు 600 ఎపిసోడ్స్ 10 సబ్జెక్టులకు సంబంధించి 500 రోజులు కంటెంట్ ప్రసారం చేస్తున్నామని సీఈవో ప్రకటించారు. టి-సాట్(తెలంగాణ స్కిల్ అకడమిక్ ట్రైనింగ్) నిపుణ ఛానల్ లో మధ్యాహ్నం 12 నుండి ఒంటి గంట, మూడు నుండి నాలుగు గంటల వరకు, విద్య ఛానల్ లో అదే రోజు రాత్రి ఎనిమిది నుండి 10 గంటల వరకు పున:ప్రసారమౌతాయన్నారు. పోటీ పరీక్షల్లో ప్రధాన సబ్జెక్టులైన తెలంగాణ ఉద్యమం, ఇండియన్ హిస్టరీ, మ్యాథ్స్, జాగ్రఫీ, పాలిటీ వంటి సబ్జెక్టులతో పాటు సోషల్ ఎక్స్ క్లూజన్, జనరల్ ఇంగ్లీష్ వంటి ప్రత్యేక సబ్జెక్టులకు సంబంధించిన కంటెంట్ ప్రసారం చేస్తున్నామని సీఈవో వివరించారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన తాము చేస్తున్న ఈ ప్రయత్నాలు విజయవంతం కావాలంటే పోటీ పరీక్షలకు హాజరయ్యే యువత తాము ప్రసారం చేసే పాఠ్యాంశాలను సరైన విధంగా ఉపయోగించుకోవాలని సూచించారు.

టి-సాట్(తెలంగాణ స్కిల్ అకడమిక్ ట్రైనింగ్) ప్రసారాలు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో మంచి తోడ్పాటు అందించాయని ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తుంటే తమ ప్రయత్నాలకు మంచి ఫలితాలు వస్తున్నాయన్న ఆనందం కలుగుతోందని సీఈవో వేణుగోపాల్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు.

## వన భోజనాలతో ప్రజల మధ్య మరింతగా సాన్నిహిత్యం

- మంత్రి కొండా సురేఖ

వరంగల్,నవంబర్23(నమస్తే ఉదయం): ఖిలావరంగల్‌లోని చింతల్ గ్రౌండ్‌లో జరిగిన పద్మశాలి కార్తీక వనభోజన మహెూత్సవానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజర య్యారు. ఈ సందర్భంగా మంత్రికి వేదపండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమ నిర్వాహకులు, ప్రజలు మంత్రిని సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మంత్రి సురేఖని నిర్వాహకులు శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందిం చారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, పూర్వీకులు మన ప్రయోజనాలను కోరి అనేక ఆచారాలను, సంప్రదాయాలను ఏర్పరిచారని, సామూహిక జీవన విధానాన్ని అలవాటు చేసే వన



భోజన కార్యక్రమం అలాంటిదేనని అన్నారు. వన భోజనాలకు వచ్చిన వారికి పేరుపేరునా మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. ఆ రోజుల్లో ప్రజలు ఆధ్యాత్మిక, సామాజిక ప్రయోజనాలను ఆశించి వన భోజనాలు జరుపుకునేవారని అన్నారు. కానీ కాల క్రమంలో కులాల వారీగా మిగతా.. 2లో

# 30న రైతు సదస్సును విజయవంతం చేయండి

## కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి

**కొత్తకోట, నవంబర్ 24(నమస్తే ఉదయం):**
ఈనెల 30న మహబూబ్ నగర్ లోజరగనున్న రైతు సదస్సును రైతులంతా తరలివచ్చి విజయవంతం చేయాలి అని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దమందడి మండలంలోని అలవాల, పెద్దమందడి, మణిగిల గ్రామాలలోని కొనుగోలు కేంద్రాల దగ్గరకి వెళ్లి రైతులను కోరారు.

వ్యవసాయంలో వచ్చిన ఆధునాతన సాగు పద్ధతులు, మెలకువలను రైతులకు తెలియజేసేలా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది.

ఈనెల 28 నుండి రైతుల కోసం వివిధ వ్యవసాయ శాఖల స్టాళ్లను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది.

ఈనెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొంటున్నారు.

యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ పంప్ కంపెనీలు నూతన ఆవిష్కరణలు, రైతులకు ఉపయోగపడేందుకు అందుబాటులోకి వచ్చిన వివిధ కంపెనీ వినూత్న ఉత్పత్తులను ఇక్కడ స్టాల్ ఏర్పాటు చేసి ఉంచుతారు.

ఆధునాతన పరికరాలు, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, డ్రోన్లు, వాటిని అన్నిటిని ప్రదర్శనలో ఉంచుతారు.

రైతులందరూ 30న జరిగే సభను వచ్చి వెళ్లే విధంగా కాకుండా రైతులకు అవగాహన కల్పించేలా మూడు రోజులపాటు 28వ తేదీ నుండి స్టాళ్లను అందుబాటులో ఉంచి మహబూబ్ నగర్ లో రైతు సదస్సులు నిర్వహించడం జరుగుతుంది.

రాష్ట్రంలోని రైతులు దేశంలో వ్యవసాయ సాగు విధానాల్లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకునేలా సదస్సు నిర్వహించడం జరుగుతుంది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని రైతులందరూ పాల్గొని రైతు అవగాహన సదస్సు విజయవంతం చేయాలని కోరుతున్నాను.

ఈ కార్యక్రమంలో పెద్దమందడి సింగల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, సింగల్ విండో డైరెక్టర్ నరేష్ కుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, గట్టు మన్యం, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి



# తాగుబోతుల వీరంగం.. ఆర్టీసి బస్సు డ్రైవర్‌పై దాడి

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 24(నమస్తే ఉదయం):**
జిల్లా కేంద్రంలో తాగుబోతులు వీరంగం సృష్టించారు. తమ బైక్‌కు ఆర్టీసీ బస్సు డ్రైవర్ సైడ్ ఇవ్వలేదంటూ ఆర్టీసీ బస్సును అడ్డగించి డ్రైవర్‌పై దాడికి పాల్పడ్డారు. పోలీసులు దాడి చేసిన యువకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే... గద్వాల పట్టణానికి చెందిన రఫీ గద్వాల ఆర్టీసి డిపోలో గల ప్రైవేట్ బస్సు కు ప్రైవేట్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం కర్నూల్ నుండి గద్వాల్ కు వస్తున్న ఆర్టీసి బస్సును గద్వాల డీఎస్పీ కార్యాలయం వద్ద బైక్‌పై వచ్చిన ముగ్గురు యువకులు అడ్డగించి, డ్రైవర్ పై దాడికి పాల్పడారు. తమ బైక్‌కు సైడ్ ఇవ్వకుండా బస్సును ఎక్కడపడితే అక్కడ ఆపుతావా అంటూ తాగిన మైకంలో ముగ్గురు యువకులు డ్రైవర్ ను చితకబాదారు. దీంతో బస్సులో ఉన్న ప్రయాణికులకు ఏమి జరుగుతుందో తెలియక గందరగోళానికి గురయ్యారు గద్వాల టౌన్ పోలీసులు అక్కడి చేరుకుని డ్రైవర్‌పై దాడి చేసిన యువకులను అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన డ్రైవర్ ను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. గద్వాల డి.ఎస్.పి ఆఫీస్ వద్ద గల బస్ స్టాప్ వద్ద ముందు ఆర్టీసి బస్సు ఆపారని, దాని వెనుకాల మా బస్సు ఆపడం జరిగిందని, అకారణంగా తమ పై ముగ్గురు యువకులు దాడికి పాల్పడారని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డ్రైవర్ రఫీ డిమాండ్ చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న సామెల్

# డిసెంబర్ 2న జరగబోయే మండల జనరల్ బాడీని విజయవంతం చెయ్యాలి

**- రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు. బి సామెల్**

**రాజేంద్రనగర్, నవంబరు 24(నమస్తే ఉదయం):**
సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సమావేశం జిఎం గట్టయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బి సామెల్ హాజరయ్యారు. సందర్భంగా సామెల్ మాట్లాడుతూ... డిసెంబర్ 2న జరగబోయే మండల జనరల్ బాడీని విజయవంతం చెయ్యాలని కోరుతూ సిపిఎం పార్టీ అనేది పేద బలహీన బడుగు వర్గాలతో పాటు ప్రజలందరికీ అండగా ఉంటూ పనిచేస్తుందన్నారు. పార్టీలో పనిచేస్తున్న మండల కమిటీ సభ్యులతో పాటుగా ప్రతి పార్టీ సభ్యులు క్రమశిక్షణగా మెలగాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని. నిరుద్యోగ యువతను ఆదుకొని ఉద్యోగాలు కల్పించాలని. డిమాండ్ చేశారు సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్ గారు మండల కార్యదర్శి జిఎం కురుమయ్య. మండల కమిటీ సభ్యులు ఎస్ మోహన్. ఎస్ రామ్మోహన్రావు సిఐటియు మండల కన్వీనర్ జె రుద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అందరి బాగోగులు కోరేటోళ్లం..

**- రెడ్డి జాగృతి వనమహోత్సవంలో ఎంపీ డీకే అరుణ**

**హైదరాబాద్ (వనస్థలిపురం), నవంబర్ 24 (నమస్తే ఉదయం):**
అందరి బాగోగులు కోరేటోళ్లుళ్ళు రెడ్డి సామాజిక వర్గంవారు అని ఎంపీ డీకే అరుణ అన్నారు. ఆదివారం హైదరాబాద్ వనస్థలీపురంలోని అనన్య ఏకో రిసార్ట్స్ లో ఆదివారం రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో వన మహోత్సవ వేడుకలు ముఖ్య అతిథిగా ఎంపీ డీకే అరుణ పాల్గొన్నారు. ఎంపీ డీకే అరుణకు రెడ్డి సామాజికవర్గ పెద్దలు, రెడ్డి జాగృతి నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టెంపుల్ డీకే అరుణ మాట్లాడుతూ... రెడ్డి సామాజికవర్గం అంటేనే అందరిని కలుపుకు పోయేటోళ్లన్నారు. ఈ సమాజంలో అన్ని వర్గాల వారు బాగుండాలని కోరేవాళ్లు రెడ్లన్నారు.రెడ్డి సామాజిక వర్గాన్నంతా ఇలా వన మహోత్సవంలో కలుసుకోవడం హ్యాపీగా ఉందన్నారు. తామే కాదు అన్ని వర్గాలు బాగుండాలన్న.. మన కుల పెద్దలు నేర్పించిన సంస్కృతి మరవొద్దన్నారు. ఆ దిశగా రెడ్డి సామాజిక వర్గం ముందుకు సాగేలా బాటలు వేసిన మన పెద్దలకు రుణపడి ఉండాలన్నారు. మనలో మరింత చైతన్యం రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు.ఎవరు కష్టమని వచ్చినా.. వారందరినీ అక్కున చేర్చుకుని సహాయం చేసే గుణమున్నోళ్లు రెడ్డి కులస్తుల న్నారు. సామాజిక సేవలో రెడ్డి కులస్తులు పాత్ర మరువలేనిదన్నారు. కులమత భేదాలు లేకుండా గ్రామస్థాయి నుంచి విదేశాల వరకు రెడ్డి కులస్తులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సామాజికవర్గ నేచర్ ను మున్ముందు కొనసాగించేలని, తరతరలాకు కొనసాగించాలని కోరుతున్నానన్నారు. ఇంత మంచి ప్రోగ్రామ్ ఆర్గనైజ్ చేసి, తనను అహ్వానించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు చెప్పారు.



# రాబోయే రోజుల్లో ప్రాంతీయ పార్టీలకి అనుబంధ పార్టీగా కాంగ్రెస్

**- తెలంగాణ బీజేపీ నాయకుడు బాల్ రెడ్డి జోస్యం**

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 24(నమస్తే ఉదయం):**
భారత దేశ ఆర్థిక రాజధాని నగరం ఉన్న మహారాష్ట్ర లో భారతీయ జనతా పార్టీ కూటమి అఖండ విజయం కార్యకర్తల్లో సంతోషం ఉత్తేజం ఇచ్చాయి అని బీజేపీ నాయకుడు బాల్ రెడ్డి అన్నారు. ఆదివారం గద్వాల జిల్లా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ...

100 పైగా సీట్లు పోటీ చేసిన కాంగ్రెస్ కేవలం 16 సీట్లు సాధించడం,అది కూడా అతి తక్కువ మార్జిన్ తో గట్టెక్కడం ద్వారా ప్రజలు కాంగ్రెస్ పార్టీ యొక్క వినాశకర విధానాలని తిరస్కరించారు అని అన్నారు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ కాంగ్రెస్ నాయకులు మహారాష్ట్ర లో ప్రచారం చేసిన ఒక్క నియోజికవర్గం లో కూడా ఆ పార్టీ విజయం సాధించలేదు సరి కదా,డిపాజిట్స్ కూడా పోయాయి అని ఎద్దేవా చేశారు.

తెలంగాణ లో తాము సంక్షేమ పథకాలు జనానికి నచ్చాయి అని,వారి ఆమోదం లభించడానికి మహారాష్ట్ర ఎన్నికలు ఉపయోగపడతాయి అని ఇక్కడి నాయకులు అన్నారు అని,వాళ్లంతా ఇపుడు ఇదే మాటకి కట్టుబడి,తెలంగాణ ప్రజలకి తాము మహారాష్ట్ర లో ఏం సాధించారో తెలియజేయాలి అని ఛాలెంజ్ చేస్తున్న అన్నారు

సంక్షేమం,అభివృద్ధి,డబల్ ఇంజిన్ సర్కార్,ఎక్ హై తో సేఫ్ హై అనే నినాదాలతో వెళ్లిన భారతీయ జనతా పార్టీ ని ప్రజలు అపూర్వంగా ఆదరించి 133 స్థానాలు ఇచ్చారు అని,ఈ విజయనికి కృషి చేసిన ప్రభారీలకి,కార్యకర్తలకి,నాయకులకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు తెలిపారు

మోదీ,అమిత్ షా,అరుణమ్మ,కిషన్ రెడ్డి,బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డిల నాయకత్వంలో తెలంగాణలో కూడా ఇవే విధానాలతో ముందుకు వెళ్లి, తెలంగాణలోబీజేపీని అప్రతిహత విజయాన్ని సాధించేలా తామందరం కృషి చేస్తాం అని ప్రకటించారు. జారండ్‌లో కూడా కాంగ్రెస్ చేసింది ఏం లేదని,ఇంతకుముందు ఉన్న 16 సీట్లు మాత్రమే మిగిలాయి అని చెప్పారు.అక్కడ ఏదో చక్రం తిప్పేద్దాం అని తెలంగాణ ప్రజల సొమ్ముతో ప్రత్యేక విమానాల్లో జార?ండ్ వెళ్లిన కాంగ్రెస్ నాయకులు నిరాశతో తిరిగి వచ్చారు అని,ఇప్పుడు ప్రజల డబ్బుతో తిరిగిన తిరుగుళ్లకి సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు.

రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ దేశలో ఉన్న ప్రాంతీయ పార్టీలకి అనుబంధ సంస్థ గా కొనసాగడం ఖాయం అని ఆయన చెప్పారు.



# మినీ అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్,నవంబర్ 24(నమస్తే ఉదయం):**
మినీ అంగన్వాడీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మినీ అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేం దుకు ఈ రోజు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను తెలంగాణ మినీ అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మీ నేతృత్వంలో సమావేశమైన ఈ బృందం మినీ అంగన్వాడీల సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లింది.

సంఘం ప్రతినిధులు వివరించిన ప్రకారం, రాష్ట్రంలోని 3,989 మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన ప్పటికీ, ఈ ప్రక్రియ పూర్తిగా అమలులోకి రాలేదని తెలిపారు. జనవరి నెల నుండి మినీ అంగన్వాడీ టీచర్లకు ప్రధాన అంగన్వాడీ టీచర్లతో సమానంగా రూ.13,650 వేతనాలు చెల్లించడం ప్రారంభించినప్పటికీ, మార్చి నెల నుండి మళ్లీ పాత వేతనం రూ.7,800 మాత్రమే అందిం చడంలో అసమతుల్యత నెలకొంది.

దీనివల్ల మినీ అంగన్వాడీ టీచర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



మినీ అంగన్వాడీ టీచర్లు ప్రధాన అంగన్వాడీ టీచర్లతో పోలిస్తే ఎక్కువ పనులు చేయాల్సి వస్తోందని, ఒక్కరే టీచర్‌గా ఉండి ఆహార పంపిణీ, పిల్లల సంరక్షణ, విద్యా కారక్రమాలు నిర్వహించడమే కాకుండా, బిఎల్ఓ డ్యూటీలు, సర్వేలు, పల్స్ పోలియో వంటి అదనపు బాధ్యతలు నిర్వర్తి స్తున్నారు. ఇంతైనప్పటికీ, హెల్పర్ పోస్టులు ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయని, ఇది వారి పనిభారం మరింత పెంచిందని తెలిపారు.

కేంద్రాలకు సంబంధించిన బకాయిలు కూడా సమస్యలలో కీలకమని సంఘ ప్రతినిధులు వివరించారు. అంగన్వాడీ కేంద్రాల రెంట్లు, కూరగాయల బిల్లులు, ఇతర ఖర్చులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఆర్థిక సమస్యలు టీచర్ల జీవనశైలిని ప్రభావితం చేస్తున్నాయి. ఈ విషయాలను వినిన కేటీఆర్, అంగన్వాడీ టీచర్లు మరియు మినీ అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా మని హామీ ఇచ్చారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాలను ప్రస్తావించి తగిన చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు మరియు మాజీ మంత్రులు కూడా హాజరై సమస్యలపై చర్చించారు.

అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అర్థం చేసుకుని, సమస్యలను పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కేటీఆర్ స్పష్టంచేశారు. మినీ అంగన్వాడీల అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి చేయడంతో పాటు వేతనాలు సమానంగా చెల్లించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.


# వన భోజనాలతో ప్రజల మధ్య మరింతగా సాన్నిహిత్యం

(మొదటి పేజీ తరువాయి)

వన భోజనాలు జరుపుకొనే ఆచారం వచ్చిందని తెలిపారు. ఒకరి కోసం అందరూ, అందరి కోసం ఒకరూ సహకరించుకుంటూ పోతే ప్రజల మధ్య సహృద్భావ సంబంధాలు పెంపొంది వసుదైక కుటుంబంగా వర్ధిల్లుతాతమనీని, సత్సంబంధాలు పెరిగి ఉన్నతంగా ఎదగడానికి తోడ్పడుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. వన భోజనాలతో ప్రజల మధ్య సాన్నిహిత్యం పెరిగి, వైవాహిక సంబంధాలతో కుటుంబ బంధాలు మరింత బలపడతాయని మంత్రి అన్నారు. వన భోజనాల తర్వాత కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించుకోవడం అభినందనీయమని మంత్రి సురేఖ పేర్కొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వం మన దేశ ప్రత్యేకత అని, విభజనలు లేకుండా పద్మశాలీలు అంతా ఐక్యంగా కొనసాగాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. గతంలో తాను పద్మశాలీల హక్కుల సాధనకు, పద్మశాలీ సంఘాలకు కావాల్సిన సౌకర్యాల కల్పనకు పోరాటం పనిచేశానని, ఇదే ఒరవడిని కొనసాగిస్తున్నానని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. పద్మశాలి ఆడబిడ్డగా అందరి కష్టసుఖాల్లో పాలుపంచు కుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తనన ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు మంత్ర ధన్యవాదాలు తెలిపారు.

## అత్తాపూర్‌లో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ


పూజలలో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**రాజేంద్రనగర్, నవంబరు 24 (నమస్తే ఉదయం):** అత్తాపూర్ లో వనం మహేందర్ రెడ్డి నివాసంలో ఆదివారం జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. స్వామివారికి పూజలు చేశారు. పూజా కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, వనం లక్ష్మీకాంతరెడిలు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో పేర్లు సరిచూసుకోండి

**రాజేంద్రనగర్, నవంబరు24(నమస్తే ఉదయం):** ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్ పరిశీలించారు. మైలార్ దేవుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రం వద్దకు


మైలార్ దేవుపల్లిలో ఓటరు జాబితాలో పేరు సరిచూసుకోండి కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్

వెళ్లిన ఆయన ఓటర్లు ఎవరైనా వస్తున్నారా.. అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓటరు జాబితాలో తమ పేరుందా.. లేదా అని ఓటర్లు చూసుకోవడానికి అవకాశం కల్పించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఓటరు జాబితాలో ఏమైన తప్పులు ఉన్నా, చిరునామ మారినా, వాటిని సరి చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ ఎ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బాబుల్ రెడ్డినగర్‌లో రక్తదానం

**రాజేంద్ర నగర్, నవంబరు24(నమస్తే ఉదయం):** మైలార్దేవుపల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ లో ఆదివారం విశ్వహిందు పరిషత్, భజరంగ్ దళ్ ఆర్యనగర్ జిల్లా ఆద్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.




రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్‌లు బాహూకరిస్తున్న బజ్‌రంగ్ దళ్ నేతలు

వారికి భజరంగళ్ నేతలు సర్టిపికెట్లు అందజేశారు. కార్యక్రమంలో భజరంగ్ దళ్ రాష్ట్ర నాయకులు ముఖేశ్ యాదవ్, మహేందర్. రాహుల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజల సుభిక్షంగా ఉండాలి

**- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**మల్కాజిగిరి, నవంబర్ 24(నమస్తే ఉదయం):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పి. వి.ఎన్.నగర్ కాలనీలో బి. జె .వై. ఎం. నాయకుడు పాక శివ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప పడి పూజ


అయ్యప్పస్వామి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కార్తీక మాసంలో అయ్యప్ప మాల ధారణ చేసి క్రమశిక్షణతో మండలం దీక్ష పూర్తి చేసుకుని శబరిమలై అయ్యప్ప దర్శనం చేసుకోవడం నిజమైన అదృష్టమని,మల్కాజిగిరి నుండి కొంత మంది అయ్యప్ప మాల వేసుకుని పాదయాత్రగా శబరిమలకు బయలుదేరారని వారం దరు కూడ ఏటువంటి ఆటంకము లేకుండా శబరిమల చేరుకొని ఇరుముడి సమర్పించి క్షేమంగా తిరిగి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మేకల రాము యాదవ్, బిజెపి నాయకులు రాజేష్ యాదవ్, అజిత్ సాయి తదితరులు ఉన్నారు.


తేజస్విని కాలని రోడ్డు వేస్తున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్


రోడ్డు వేస్తున్న ప్రాంతంలో అత్తాపూర్ ఇన్స్‌పెక్టర్ టి. వెంకట్రామి రెడ్డి

## తమ స్థలంలో నుంచి వేస్తున్న రోడ్డును ఆపండి..

**రాజేంద్రనగర్, నవంబరు 24(నమస్తే ఉదయం):** మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు నిర్మిస్తున్న అపార్ట్మెంటుకు మా స్థలంలో నుంచి జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు రోడ్డు వేస్తున్నారని, దాన్ని ఆపాలని అత్తాపూర్ కు చెందిన కొండకళ్ల శ్రీకాంత్రెడ్డి, కొండకళ్ల మనికాంత్ రెడ్డిలు వాపోయారు. తాము విన్నవించుకున్న జీహెచ్ఎంసీ నుంచి రోడ్డు కాంట్రాక్టు పొందిన కాంట్రాక్టర్ పోలీసుల సహకారంతో రోడ్డు పనులు చేస్తున్నారన్నారు. ఇండ్లే లేని ఈ ప్రాంతంలో రోడ్డు ఎవరికోసం వేస్తున్నారని ప్రశ్నించారు. కొండకళ్ల శ్రీకాంత్ రెడ్డి, కొండకళ్ల మనికాంతిరెడ్డిలు రోడ్డు వేస్తున్న ప్రాంతానికి చేరుకుని నిరసన చేపట్టారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి.... అత్తాపూర్ తేజస్వీనికాలనీలో సర్వేనెంబర్ 94లో 2,490.18 గజాల స్థలం తమ పేరున ఉందన్నారు. దాని పక్కనే హైదరూడ కు చెందిన బండారు నారాయణ స్థలం ఉందన్నారు. వాటికి ముందు మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి వరున్ కు సంబందించిన స్థలాలు ఉన్నాయన్నారు. బండారు కుటుంబ సభ్యులు, జూపల్లి కుటుంబ సభ్యులు కుమ్మకై తమ స్థలాన్ని కాజేయాలని కుట్ర పన్నారన్నారు. తమ స్థలాన్ని గిఫ్ట్ డీడ్ చేసుకుని తమకు డబ్బులు చెల్లించలేదన్నారు. దీనిపై తాము చేసిన గిఫ్ట్ డీడ్ ను క్యాన్సిల్ చేయడానికి రంగారెడ్డి జిల్లా కోర్టులో కేసు వేశామని, అది డిసెంబర్ 9వ తేదీన హియరింగ్ కు ఉందన్నారు. కేసు కోర్టులో ఉండగానే తమ స్థలంలో రోడ్డు వేస్తున్నారని వాపోయారు. అదేమని జీహెచ్ఎంసీ అధికారులను ప్రశ్నిస్తే వారు రోడ్డు వేస్తున్న సలానికి గిఫ్ట్ డీడ్ ఉందని అది రోడ్డు కు ఇవ్వడంతోనే. రోడ్డు వేస్తున్నామని అంటున్నారన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్/బండ్లగూడ/శంషాబాద్/షాపూర్, నవంబర్ 24(నమస్తే ఉదయం)**

కిస్మత్పూర్, హిమాయత్ సాగర్ శంషాబాద్ షాపూర్ విద్యుత్ సెక్షన్లలో వివిధ మరమ్మత్రా నిమిత్తం సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్లు తెలిపారు. కిస్మత్పూర్ విద్యుత్తు సెక్షన్ పరిధిలోని స్నేహిత హిల్స్ సబ్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయ నగర్, సంధ్యా నగర్, ఇందిరమ్మ కాలనీ, ఆదర్శనగర్, మాచన్పల్లి ఎంక్లేవ్, ఆనంద్ ఎంక్లేవ్, వీర బ్రహ్మేంద్ర కాలనీ, ద్వారకా నగర్, భారతి నగర్, యాదవ మిత్ర కాలనీ, డీడీ కాలనీ, సాయిబాబా నగర్, ఖాళీ మందిర్, బ్యాంకాలని, మై చల్ కాలనీ, డాన్ బోస్కో చర్చ్, జి ఆర్ నగర్ పరిధిలలో విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు.

### హిమాయత్ సాగర్ సెక్షన్‌లో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని గంధంగూడ విద్యుత్ సబ్టేషన్ పరిధిలో వార్షిక నిర్వహణ నిమిత్తం ఇండస్ వ్యాలీ , సంజయ్ గాంధీ నగర్, భవాని కాలనీ, బైరాగి గూడ, శివ సాయి నగర్, సుబ్రహ్మణ్య కాలనీ, రంగారెడ్డి కాలనీ, దత్తాత్రేయ కాలనీ, వాల్మీకి ఆశ్రమం, శివపురి, సాయి బాలాజీ నగర్, కేకే-1,2, ఫీల్ గుడ్ హెూమ్స్, శ్రీనివాస కాలనీ, కేకే-4, తిరుమల హిల్స్ గుట్ట, గంధం గూడ విలేజ్, విగ్నేశ్వర కాలనీ, చంద్రయ్య కాలనీ, కిష్టారెడ్డి



స్కూల్, డిస్కవరీ స్కూల్, గంధం గూడ గృహాలు, పావని పటేల్, రఘురాం నగర్ కాలనీ, నర్సారెడ్డి కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రశాంత్ నగర్, తిరుమల గార్డెన్, రాధా రియటెర్స్, పావని హార్మోని విల్లాస్, బచ్పన్ స్కూల్, పద్మశ్రీ హిల్స్ ప్రధాన రహదారి, పి అండ్ టీ కాలనీ విద్యుత్ ఫీడర్, స్పెషల్ బ్లాక్ కీర్తి రిచ్మండ్ ప్రాంతాలలో మధ్యాహ్నము రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్నేహిత హిల్స్ ఫేస్ -1,2, రాయల్ ఓక్ ఫర్నిచర్, ఇండియన్ పబ్లిక్ స్కూల్, స్టోన్ ఏజ్ అపార్ట్మెంట్స్, బ్రాడ్ వే హెూటల్, షాదన్ కాలేజ్, పీరం చెరువు విలేజ్, వాసతి ఆనంది, ఎంపైర్ ఇన్ సిగ్మా విల్లాస్, గిరిదారి అపార్ట్మెంట్స్, ఇలాంటి కాలనీ ఏబిసిడి, స్పెషల్ బ్లాక్స్, కీర్తి రిచ్మండ్, వాంబే కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు భవన సముదాయం, ఎల్ అండ్ టి లేబర్ క్వార్టర్స్, ఎల్ అండ్ టి కన్స్ట్రక్షన్ ప్రాంతాలలో వివిధ మరమత్రా నిమిత్తం సోమవారం సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ బి అమర్ సింగ్ తెలిపారు

### శంషాబాద్‌లో...

శంషాబాద్ విద్యుత్ ఫీడర్ పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడానికి ఎం.ఆర్.ఓ ఆఫీస్, మహావీర్ బిల్డర్స్, శంషాబాద్ మార్కెట్, ఇంచ్ బై ఇంచ్, కాశిష్ ఫంక్షనాల్, సంపత్ నగర్, హుడా రోడ్డు, మున్సిపల్ ఆఫీస్, కే ఎల్ సి సి ఫంక్షన్ హాల్ ప్రాంతాలలో సోమవారం ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు, 12:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు.

### షాపూర్‌లో...

రామంజ పూర్ విద్యుత్ పీటర్ పరిధిలో సోమవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మల్కారం విద్యుత్ ఫిల్టర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కవేలిగూడ, రామంజపూర్, రామంజపూర్ తాండ, బోటి గూడ, మల్కారం గ్రామం ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## తెలంగాణ మూవీ, మరియు టీవీ ఆర్టిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**జూబ్లీహిల్స్, నవంబర్ 24(నమస్తే ఉదయం):** టీఎమ్‌టీడీఏయూ (తెలంగాణ మూవీ, టీవీ మరియు డిజిటల్ ఆర్టిస్టుల యూనియన్) ఆధ్వర్యంలో చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మరియు మాగ్నాడ్ ఆసుపత్రి, యూసఫ్‌గూడ మద్దతుతో నవంబర్ 22, 23, 24 తేదీల్లో మూడు రోజుల పాటు మెగా వైద్య శిబిరంను ఘనంగానిర్వహించారు.

### మొదటి రోజు

మొత్తం 142 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య పరీక్షలు, అందించారు. ప్రత్యేక అతిథిగా తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డైరెక్టర్ వీర్ శంకర్ హాజరయ్యారు. తెలంగాణ మూవీ టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ బాద్యులను అభినందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కళాకారులకి క్యారెక్టర్స్ విషయంలో డైరెక్టర్ అసోసియేషన్ తరపున సహాకరిస్తామని హామీ ఇచ్చారు.

### రెండవ రోజు

హాజరు అయిన 160 మందికి, వైద్య పరీక్షలు నిర్వహించారు. లేబర్ కమిషనర్ గౌతమి దాస్ ముఖ్య అతిథిగా హాజరై,తగు సూచనలు అందించారు. గవర్నమెంట్ నుంచి వస్తున్నటువంటి సౌకర్యాలు అన్నిటిని కళాకారులకు అందిస్తామని చెప్పారు అలాగే కళాకారులకు ఈశ్రం కార్డ్స్ విషయంలో కూడా పూర్తిగా సహకరిస్తారని హామీ ఇచ్చారు. ప్రత్యేకించి ఈ వైద్య శిబిరాన్ని చూసి ఇక్కడ జరుగుతున్న వైద్య పరీక్షలను చూసి లేబర్ కమిషనర్ యూనియన్ యూనియన్ బాద్యులని అభినందించారు.

### మూడవ రోజు

ఆదివారం కావడంతో 24 క్రాఫ్ట్ లో గల ఇతర యూనియన్ సభ్యులు సుమారు 300 మంది కి వైద్య సేవలు అందించారు. తెలంగాణ భాషా , సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మమిడి హరికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వం నుంచి కళాకారులకు ఎ రకమైన సహకారం కావాలన్నా మ సంస్కృతిక శాఖ తరుపన అందిస్తాము అని చెప్పారు. ఇలాంటి వైద్య


ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు

సదుపాయని కల్పిస్తూ కళాకారులకి అండదండలు ఉంటున్న తెలంగాణ మూవీ టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ని ప్రత్యేకంగా అభినందించారు.

తెలంగాణ మూవీ, టీవీ మరియు డిజిటల్ ఆర్టిస్టుల యూనియన్ గౌరవ అధ్యక్షులు పృథ్వీ రాజ్ మెగా హెల్త్ క్యాంపు ని నిర్వహించిన యూనియన్ అధ్యక్షుడు రాజశేఖర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్య శిబిరం మేగాస్టార్ చిరంజీవి ప్రేరణతో, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ మాధవి , స్వామి నాయుడు సహకారంతో నిర్వహించారు.

అధ్యక్షుడు రాజశేఖర్ పర్యవేక్షించగా, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు:

జనరల్ సెక్రటరీ: బి. నూకరాజు

వైస్ ప్రెసిడెంట్లు: డి. పద్మ రేఖ, శ్రీనివాస్ రాథోడ్

ఆల్ కమిటీ చైర్మన్: నందూరి రాము, వర్కింగ్ ప్రెసిడెంట్: అష

ట్రెజరర్:ఎస్.ఆర్.ఎస్ ప్రసాద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.పి.రెడ్డి,జాయింట్ సెక్రటరీ,రజిని శ్రీకళ ఈసీ సభ్యులు,మాధురి, ఎల్. పద్మ, సౌదమిని,ర్యాలీ మోహన్ రావు, వాలి సత్య ప్రకాష్, కే.,సంజీవరావు, ఆకెళ్ళ గోపాల్,కృష్ణ, కుటుంబ శర్మ ,జూనియర్ శోభన్ బాబు, కందుల శివ,వర్షిత మరియు పిఆర్ఓ గోంగూర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈ మెగా వైద్య శిబిరం అనేక మందికి వైద్య సేవలను అందిచేలా కృషి చేసిన చిరంజీవి నే సమాజసేవలో మరో ఉదాహరణ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాగ్నాయిడ్ హాస్పిటల్స్ సంపత్ మేనేజింగ్ డైరెక్టర్ సాహస్ కుమార్,డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్, డాక్టర్ అమ్రిష్ రామ్ రెడ్డి జనరల్ సర్జన్ & మెడికల్ డైరెక్టర్, డాక్టర్ మహేంద్ర బిరాదార్ పల్మోనాలజీ మెడికల్ సూపరింటెండెంట్, డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి .ఎన్ సీనియర్ కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ మెడిసిన్, డాక్టర్ వంశీ కృష్ణ ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ శ్వేతా దామచెర్ల జనరల్ మెడిసిన్ %డ% డయాబెటాలజీ, డాక్టర్ సింధు కొడాలి గైనకాలజిస్ట్, డాక్టర్ చంద్రిక డాక్టర్ నవీన్,.సాయికిరణ్ ఆపరేషన్స్ మేనేజర్ అడ్మినిస్ట్రేషన్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దిశా మళ్ళీ మోసపోయిందా?

బాలీవుడ్‌లో అతితక్కువ కాలంలో భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న భామ దిశాపటానీ. భారీ పాన్ ఇండియా చిత్రాలలో నటిస్తున్న సంగతి తెలిసిందే. %-%కల్కి 2898 ఏడి%-% లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ లో నటించిన దిశా ఇటీవలే విడుదలైన మరో పాన్ ఇండియన్ మూవీ %-%కంగువ%-%లోను కీలక పాత్రను పోషించింది. మునుముందు సౌత్ లో పలు భారీ పాన్ ఇండియా చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే దిశా పటానీ వ్యక్తిగత జీవితం, డేటింగ్ లైఫ్ గురించి తెలిసిందే. దిశా గతంలో ట్యాలెంటెడ్ హీరో టైగర్ ష్రాఫ్ తో డేటింగ్ చేసింది. అతడితో కొన్నేళ్ల పాటు డేటింగ్ చేశాక, బ్రేకప్ అయిన సంగతి తెలిసిందే. ఆ ఇద్దరూ ఇప్పుడు మంచి స్నేహితులుగా ఉన్నారు. అయితే టైగర్ ష్రాఫ్ కంటే ముందే దిశా వేరొకరి చేతిలో మోసపోయిందని తాజాగా లీకైంది. దిశా పటానీ గతంలో పార్థ్ సమథాన్ అనే టీవీ నటుడితో డేటింగ్ చేసింది. పార్త్ మాజీ బిగ్ బాస్ కంటెస్టెంట్ .. మాస్టర్ మైండ్ వికాస్ గుప్తాకు సన్నిహితుడు. వికాస్ -పార్త్ బహిరంగంగా గొప్ప స్నేహితులు అని అందరికీ తెలుసు. దిశాతో పార్థ్ ఒకానొక సమయంలో నిండా ప్రేమలో మునిగాడు. దిశ గురించి పిచ్చిగా పొసెసివ్‌గా ఉండేవాడు. కానీ ఆ ఇద్దరికీ ఓ ప్రత్యేక కారణం వల్ల బ్రేకప్ అయింది. దిశా అతడిని విడిచిపెట్టడానికి కారణం.. తన ఫోన్‌ను దిశా నిరంతరం తనిఖీ చేయడమేనని తెలిసింది. దిశా పొసెసివ్‌నెస్‌ని చూసి, ఆమెను విడిచిపెట్టాలని పార్థ్ నిర్ణయించుకున్నాడు. దిశా టైగర్ ష్రాఫ్‌తో డేటింగ్ ప్రారంభించింది, కానీ కొన్ని సంవత్సరాల క్రితం సంబంధం ముగిసింది.





## నవంబర్ 28న 'గేమ్ చేంజర్'

# థర్డ్ సింగిల్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఓ వైపు అభిమానులు, మరోవైపు సినీ ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. గేమ్ చేంజర్‌ను ఎస్‌వీసీ, ఆదిత్యరామ్ మూవీస్ సంస్థలు తమిళంలో విడుదల చేస్తుండగా హిందీలో ఏఏ ఫిలిమ్స్ అనిల్ తడాని రిలీజ్ చేస్తున్నారు. పక్కా ప్రమోషనల్ స్ట్రాటజీతో సినిమాపై అంచనాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌కు నెక్ట్స్ రేంజ్‌లో సినిమా ఉండేలా డైరెక్టర్ శంకర్ సినిమాకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఇప్పటికే గేమ్ చేంజర్ చిత్రం నుంచి వచ్చిన పాటలు సోషల్ మీడియాను షేక్ చేశాయి. 'జరగండి', 'రా మచ్చా' పాటలు యూట్యూబ్‌లో చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. ఇక మరోసారి శ్రోతల్ని, అభిమానుల్ని కట్టి పడేసేందుకు మూడో పాటను రిలీజ్ చేయబోతోన్నారు. న్యూజిలాండ్‌లో రామ్ చరణ్, కియారా అద్వానీలపై షూట్ చేసిన ఈ మెలోడీ గీతాన్ని నవంబర్ 28న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ మేరకు అప్డేట్ ఇస్తూ వదిలిన పోస్టర్లో రామ్ చరణ్, కియారా ఎంతో కూల్‌గా కనిపిస్తున్నారు. డిసెంబర్ 21న అమెరికాలో చరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి 'గేమ్ చేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్ అత్యంత భారీగా నిర్వహించబోతోన్నట్టుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. గేమ్ చేంజర్ టీజర్‌తో అంచనాలు పెంచిన చిత్రయూనిట్ మున్ముందు మరిన్ని ప్రమోషనల్ కంటెంట్‌తో ఆడియెన్స్ ముందుకు రానుంది. రామ్ చరణ్ ఈ చిత్రంలో రెండు పవర్‌ఫుల్ పాత్రల్లో మెప్పించనున్నారు.

# జ్యోతి గ్లామర్ డోస్

గుప్పెడంత మనసు సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులకి పరిచయం అయిన కన్నడ నటి జ్యోతి పూర్వజ్. జ్యోతి రాయ్ పేరుతో నటిగా అరంగేట్రం చేసిన ఈ బ్యూటీ సీరియల్ లో హీరో తల్లి పాత్రలో నటించింది. తరువాత ఈ సీరియల్ లో తన పాత్ర కంప్లీట్ అయ్యాక పూర్తిస్థాయిలో గ్లామర్ వైపు ఫోకస్ చేసింది. యంగ్ డైరెక్టర్ సుకు పూర్వజ్ ని వివాహం చేసుకున్న జ్యోతి రాయ్ తన పేరుని కూడా మార్చుకుంది. ప్రస్తుతం సుకు పూర్వజ్ దర్శకత్వంలోనే 'ఏ మాస్టర్ పీస్' అనే సూపర్ హీరో చిత్రంలో జ్యోతి పూర్వజ్ నటించింది. ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. అలాగే భర్త సుకు దర్శకత్వంలో రీసెంట్ గా 'కిల్లర్' అనే సినిమాకి ఆమె సైన్ చేసింది. దాంతో పాటు మరో సినిమా కూడా ఆమె చేతిలో ఉంది. ఇలా మూడు, నాలుగు సినిమాలకి జ్యోతి పూర్వజ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇవన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. ఇదిలా ఉంటే జ్యోతి పూర్వజ్ ఇన్ స్టాగ్రామ్ లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన గ్లామర్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో జ్యోతి షేర్ చేస్తూ ఉంటుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతాయి. రెగ్యులర్ గా జిమ్ లో వర్క్ అవుట్ లు చేస్తూ పర్ఫెక్ట్ లుక్ తో తన అందాన్ని జ్యోతి పూర్వజ్ మార్చుకుంటుంది. ఆమె అందం, ఆకర్షణతో ఇట్టే ఆకట్టుకుంటుంది. ఈ కారణంగానే జ్యోతి పూర్వజ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంటుంది. కొన్ని ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. మంత్రముగ్ధులని చేసే అందంతో ప్రకాశవంతంగా మెరిసిపోతుంది. ప్రతి హృదయాన్ని ఆమె గ్లామర్ ఇట్టే ఆకర్షిస్తుంది.





# ఎవరు నెం.1 హీరో

తెలుగు సినీ పరిశ్రమ రోజురోజుకు అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. రాజమౌళి లాంటి దర్శకులు జాతీయస్థాయికి, అక్కడి నుంచి అంతర్జాతీయస్థాయికి తీసుకువెళ్లగా, సుకుమార్, కొరటాల శివ, త్రివిక్రమ్ శ్రీనివాస్ లాంటి దర్శకులు దాన్ని అలాగే కొనసాగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. తెలుగు స్టార్ హీరోలకు దేశవ్యాప్తంగా క్రేజ్ పెరుగుతోంది. ప్రభాస్ ఇప్పటికే తెలుగుకన్నా హిందీ హీరో అయిపోయాడు. అలాగే జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్ చరణ్ పాన్ ఇండియా హీరోలుగా చెలామణి అవుతున్నారు. దేశవ్యాప్తంగా వీరికి క్రేజ్ ఉంది. మహేష్ బాబు, పవన్ కల్యాణ్, చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్, నాని, రవితేజ లాంటివారు తెలుగులోనే సినిమాలు చేస్తున్నారు. నాని మాత్రం ఇతర భాషల్లో కూడా తన సినిమాల విడుదల ఉండేలా చూసుకుంటున్నారు. నిరంతరం చర్చ జరుగుతోంది ఏ భాషలో లేనివిధంగా మన తెలుగులోనే ఎక్కువమంది స్టార్ హీరోలున్నారు. వీరిలో నెంబర్ 1 ఎవరు అనే చర్చ నిరంతరం జరుగుతూనే ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో నెంబర్ వన్ అనేది సినిమా సినిమాకు మారిపోతోంది. ఒక హీరో సినిమా థియేటర్లలో రూ.500 కోట్లు రాబడితే, తర్వాత మరో హీరో సినిమా రూ.వెయ్యి కోట్లు రాబడుతోంది. ఆ తర్వాత మరో హీరో సినిమా రూ.1500 కోట్లు రాబడుతోంది. ఇలా హీరో క్రేజ్ అనేది థియేటర్లలో, దేశవ్యాప్తంగా వసూలయ్యే వసూళ్లనుబట్టి ఆధారపడి వుంటుంది. సినిమా ఫ్లాప్ అయితే తర్వాత సినిమా మీద అంచనాలు ఉండటంలేదు. " ఆ హీరోతో కలిసి బెడ్ రూమ్‌లో రెచ్చిపోయిన కీర్తి సురేష్..'మహానటి'కి ఇదో మాయని మచ్చ" ఎవరికి ఎక్కువ కలెక్షన్లు వస్తే వారే స్టార్ హీరోల సినిమా అనే సంబంధం లేకుండా మీడియం రేంజ్, చిన్న సినిమా హీరోలు నటించిన సినిమాలు కూడా అద్భుతమైన కలెక్షన్లు కొల్లగొట్టి ఒక్కసారిగా వారిని స్టార్ హీరోలుగా మార్చేస్తున్నాయి. ఏ హీరో స్థానం ఒకే స్థానంలో ఉండటంలేదు. సినిమా సినిమాకు మారిపోతోంది. ఎవరైతే బాక్సాఫీస్ వద్ద అత్యధిక కలెక్షన్లు సాధిస్తారో వారే నెంబర్ వన్ గా నిలుస్తున్నారు. తర్వాత మరో హీరో సినిమా వచ్చి కొంచెం ఎక్కువ కలెక్షన్లు సాధించగానే అతను నెంబర్ వన్ హీరో అయిపోతున్నాడు. ఇలా పర్మినెంట్ గా నెంబర్ వన్ హీరో అని కాకుండా సినిమా సినిమాకు, వాటి కలెక్షన్ల ఆధారంగా నెంబర్ వన్ ఎవరనేది ఆధారపడుతోంది. సినిమాకు వచ్చే కలెక్షన్లే హీరోల స్థానాలను నిర్ణయిస్తున్నాయి.



## ఫిలింఫేర్ షార్ట్ ఫిలిం

# అవార్డ్సులో "సత్య"

హార్ట్ టచింగ్ షార్ట్ ఫిలింగా అందరి ప్రశంసలు పొందింది సుప్రీమ్ హీరో సాయిదుర్గ తేజ్ నటించిన "సత్య". ఈ షార్ట్ ఫిలిం ఇప్పుడు ఫిలింఫేర్ షార్ట్ ఫిలిం అవార్డ్స్ 2024లో పోటీ పడుతోంది. పీపుల్స్ ఛాయిస్ కేటగిరిలో "సత్య" షార్ట్ ఫిలిం పోటీలో నిలిచింది. ఈ సందర్భంగా సాయిదుర్గ తేజ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. తమ మనసుకు దగ్గరైన షార్ట్ ఫిలిం ఇదని, "సత్య" షార్ట్ ఫిలిం చూసి ఓటు వేయాలని ప్రేక్షకుల్ని కోరారు. దిల్ రాజు ప్రొడక్షన్స్ తో కలిసి తమ విజయదుర్గ ప్రొడక్షన్స్ సంస్థలో చేసిన తొలి ప్రయత్నంగా "సత్య" ఎన్నో మెమొరీస్ ఇచ్చిందని సాయిదుర్గ తేజ్ పేర్కొన్నారు. "సత్య" షార్ట్ ఫిలింలో స్వాతి రెడ్డి హీరోయిన్‌గా నటించింది. హర్షిత్, హన్షిత నిర్మాతలుగా వ్యవహరించారు. విజయకృష్ణ వీకే దర్శకత్వం వహించారు. మ్యూజికల్ షార్ట్ ఫిలింగా "సత్య" ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇచ్చింది. ఫిలింఫేర్ వెబ్ సైట్ ద్వారా ప్రేక్షకులు తమ ఓటును వినియోగించుకోవచ్చు.

## పూజా కార్యక్రమాలతో

# ప్రారంభమైన "వశిష్ఠ"

సుమన్ తేజ్, అను శ్రీ హీరో హీరోయిన్లు గా నటిస్తున్న సినిమా "వశిష్ఠ". ఈ చిత్రాన్ని బేబి నేహా సమర్పణలో లిటిల్ బేబీస్ క్రియేషన్స్ బ్యానర్ పై నోరి నాగప్రసాద్ నిర్మిస్తున్నారు. మైథలాజికల్ సోషల్ డ్రామా కథతో దర్శకుడు హరీశ్ చావా రూపొందిస్తున్నారు. "వశిష్ఠ" మూవీ ఈ రోజు పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు అతిథులుగా పాల్గొన్నారు. తెలుగు టెలివిజన్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగబాల సురేష్ కుమార్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్



నివ్వగా, నిర్మాత లయన్ సాయివెంకట్ స్క్రిప్ట్ అందజేశారు. నటుడు గగన్ విహారి కెమెరా స్విచ్ఛాన్ చేశారు. యాడ్ ఫిలింమేకర్ యమున కిషోర్ ఫస్ట్ షార్ట్ డైరెక్షన్ చేశారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ హరీశ్ చావా మాట్లాడుతూ – మా వశిష్ఠ మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే సోషల్ డ్రామా ఇది. ఔట్ అండ్ ఔట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ. కథ వినగానే సింగిల్ సిట్టింగ్ లో మా హీరో సుమన్ తేజ్ ఓకే చేశారు. మంచి టీమ్ నాకు సపోర్ట్ గా దొరికింది. మ్యూజిక్ మీర్ వలీ, డీవోపీ కార్తీక్ ఎంతో సపోర్టివ్ గా ఉన్నారు. టీమ్ లో ఏ టెక్నీషియన్ కూడా ఇబ్బంది పెట్టకుండా కోపరేట్ చేస్తున్నారు. అలాగే మా ప్రొడ్యూసర్ నాగ ప్రసాద్ నాకు వెన్నంటే ఉన్నారు. ఒక మంచి మూవీతో మీ ముందుకు వస్తాం. మీ అందరి సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నా అన్నారు.

# పెయిడ్ ప్రీమియర్స్ ఫ్లస్సేనా?



పెయిడ్ ప్రీమియర్ అన్నది దమ్మున్నోడి మాట..బాట అనొచ్చు. ప్రొడక్ట్ పై ఎంతో నమ్మకం ఉంటే తప్ప పెయిడ్ ప్రీమియర్ సాహసం చేయరు. పక్కాగా కొడతాం? అనే నమ్మకం మేకర్స్ లో ఉంటేనే పెయిడ్ ప్రీమియర్ జోలికి వెళ్లాలి. లేదంటే? ఉన్నది కూడా ఊడిపోతుంది అన్నది అంతే వాస్తవం. పెయిడ్ ప్రీమియర్ కి ముందస్తు పాజిటివ్ టాక్ వస్తే ఓపెనింగ్స్ ఎలా ఉంటాయో? సినిమా పోయింది అనే టాక్ వస్తే? పరిస్థితి అంతే దారుణంగా ఉంటుంది అన్నది గుర్తించాలి. విషయం ఉన్న చిన్న సినిమాలకు పెయిడ్ ప్రీమియర్ అన్నది ఓ వరంగా చెప్పొచ్చు. టాలీవుడ్‌లో ఇప్పుడు ఇదే ట్రెండ్. 90 శాతం మందికి ఇది కలిసొస్తుంది. ఒక్కరోజు ముందు సినిమా చూపించడం అంటే అనుకున్నంత ఈజీ కాదు.. ఆ సినిమా భవిష్యత్తును ముందుగానే డిసైడ్ చేసే హక్కు ఆడియన్స్ చేతిలో పెట్టడమే. అది కొన్నిసార్లు వర్కవుట్ అవ్వొచ్చు.. కొన్నిసార్లు కాకపోవచ్చు. కానీ చిన్న సినిమాని జనాల్లోకి తీసుకెళ్లడనికి ఏకైక మార్గం ఇది. పెళ్లి చూపులు' ఆ తర్వాత 'బేబి' ,'సామజవరగమన', 'మేజర్', 'సార్', 'ఘాజీ' ,'బలగం', 'రైటర్ పద్మభూషణ్' ఇంకా చాలా సినిమాలు పెయిడ్ ప్రీమియర్లతోనే మంచి విజయాలు సాధించాయి. ఇవన్నీ రిలీజ్ కి ఒకటి రెండు రోజుల ముందే వేసిన సినిమాలు. వీటికి రిలీజ్ అనంతరం మంచి పాజిటివ్ టాక్ వచ్చింది. దీంతో భారీ ఎత్తున ఓపెనింగ్స్ దక్కాయి. అప్పటికప్పుడు థియేటర్ల సంఖ్య పెరిగింది. ఈసినిమాల్లో కంటెంట్ ఉంది కాబట్టి హిట్ అయ్యాయి. కంటెంట్ లేకుండా పెయిడ్ ప్రీమియర్లు వేస్తే ఫలితం శూన్యమే. అలాంటి సినిమాలకు పెయిడ్ ప్రీమియర్ అన్నది అతి పెద్ద రిస్క్. కనీస ఓపెనింగ్ లు కూడా రావు. ఇలాంటి సినిమాలు పెయిడ్ ప్రీమియర్ కాకపోయి ఉంటే? టాక్ ఎలా ఉంది? అన్నది జనాలకు తెలియదు. కనీసం ఓ సారి ట్రైచేద్దామనో? టైంపాస్ కోసమైనా థియేటర్ కి వచ్చే అవకాశ ఉంటుంది.

**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733